క్లుప్తంగా

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ


మొక్క నాటుతున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. ఎచ్చెర్ల మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉపాధి హామీ పథకంలో భాగంగా శనివారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో సీపాన హరిహరరావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళాలు

అరసవల్లి: ప్రత్యక్ష దైవం అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి జిల్లాకు చెందిన ఎ.రామారావు, అన్నపూర్ణ దంపతులు రూ.1,00,111, బాలిక శ్రీహరి, లక్ష్మి కలిసి రూ.1,00,016 విరాళంగా సీనియర్ అసిస్టెంట్ అట్టాడ శ్రీనివాస్‌కు శనివారం అందజేశారు. అనంతరం దాతలు ఆదిత్యున్ని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

ఎచ్చెర్ల క్యాంపస్: తన కుమారుడు పప్పల విద్యాసాగర్(44) గత నెల 14 నుంచి కనిపించడం లేదని తోటపాలేం పంచాయతీకి చెందిన బాలాజీరావు ఎచ్చెర్ల పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. భార్యాభర్తల కలహాల నేపథ్యంలో బావమరిది ఫిర్యాదు మేరకు గతంలో విద్యాసాగర్‌పై దాడి కేసు నమోదైంది. తాజా ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆనందపురంలో అన్నదానం


అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

జి.సిగడాం: మండలంలోని ఆనందపురం సాయిబాబా ఆలయం ప్రాంగణంలో మండల సీనియర్ నాయకులు, వాండ్రంగి గ్రామానికి చెందిన బూరాడ వెంకటరమణ ఆర్థిక సాయంతో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సాకేటి నాగరాజు, కలిశెట్టి కాశీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ముళ్లపూడికి పురస్కారం


ముళ్లపూడి రామచంద్రరావు


జి.సిగడాం: మండలంలోని ఎస్.పి.ఆర్.పురం గ్రామానికి చెందిన రంగస్థల నటుడు, నంది అవార్డు గ్రహీత, అభినవ దుర్యోధన ముళ్లపూడి రామచంద్రరావు స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారానికి ఎంపికయ్యారు. స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని తెలుగు వెలుగు సాహితీ వేదిక ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఫిబ్రవరి 2న విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అవార్డు ప్రదానం చేస్తారు.

ప్రథమ చికిత్సపై అవగాహన తప్పనిసరి


శిక్షణ పూర్తి చేసుకున్న వారితో నిర్వాహకులు

శ్రీకాకుళం కల్చరల్: ప్రతిఒక్కరూ ప్రథమ చికిత్సపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తెన్నేటి వెంకట బాల మురళీకృష్ణ అన్నారు. రెడ్‌క్రాస్ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంలో ప్రథమ చికిత్సపై శిక్షణ శనివారంతో ముగిసింది. రెడ్‌క్రాస్ ప్రోగ్రాం మేనేజర్ గొలివి రమణ, డాక్టర్ శ్రీకాంత్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. అనంతరం ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కార్యదర్శి బి.మల్లేశ్వరరావు, మేనేజింగ్ కమిటీ సభ్యులు ఎం.కల్యాణ్ చక్రవర్తి, చిన్మయరావు, పి.చైతన్య కుమార్, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయసేవలపై అవగాహన



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా

శ్రీకాకుళం పాతబస్టాండ్: న్యాయ సేవాధికార సంస్థ అందిస్తున్న సేవలపై పారా లీగల్ వలంటీర్లు అవగాహన కలిగి ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం పారా లీగల్ వలంటీర్లపై అవగాహన సదస్సు నిర్వహించారు. విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు, న్యాయవాది ఎ.భువనేశ్వర్, న్యాయవాది జి.ఇందిరా ప్రసాద్ పాల్గొన్నారు.

సాయీ శరణం.. బాబా శరణం!


46అడుగుల నాగసాయి విగ్రహం వద్ద భక్తులు

- ఆనందపురంలో సాయికోటి మహాస్థూపం వార్షికోత్సవాలు
- నేటి యాత్రకు లక్షన్నర మంది భక్తులు రాక
- ఏర్పాట్లు పూర్తి చేసిన కమిటీ సభ్యులు


ఆలయంలో కొలువైన బాబా

జి.సిగడాం : మండలంలోని ఆనందపురంలో షిరిడీ సాయిబాబా, 100 అడుగుల ఎత్తుగల వెంకటసాయికోటి మహాస్థూపం 23వ వార్షికోత్సవానికి సర్వం సిద్ధమైంది. ఈ నెల 19 నుంచే వేడుకలు ప్రారంభం కాగా.. ఆదివారం జరిగే కోటి నామాల పుస్తకాల ఉత్సవానికి లక్షలాది మంది సాయి భక్తులు హాజరుకానున్నారు. ఉదయం 4 గంటల నుంచే సాయి కోటి నామాల పుస్తకాలను సమర్పించేందుకు భక్తులు రానున్న నేపథ్యంలో నిర్వాహకులు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారు. 100 అడుగుల సాయిస్థూపంతో పాటు 46 అడుగుల నాగసాయి, వచ్చదనంతో కూడిన ఆహ్లాదకర వాతావరణం ఇక్కడి ప్రత్యేక ఆకర్షణలు. పూజ్య గురువులు అమ్ముల సాంబశివరావు ఆధ్వర్యంలో ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ నిర్మాత మక్క వెంకటసాయి తెలిపారు.


ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

భారీగా పోలీసు బందోస్తు..

సాయిబాబా యాత్రలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్‌ఐ వై.మధుసూధనరావు తెలిపారు. రాజాం -శ్రీకాకుళం ప్రధాన రహదారిలో ఆనందపురం ఉన్న నేపథ్యంలో రాకపోకలకు అంతరాయం కలగకుండా గ్రామపరిధిలో ప్రత్యేక పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేశామన్నారు.


వంద అడుగుల వెంకటసాయి మహాస్థూపం

సర్వం సిద్ధం..



100 అడుగుల సాయి మహాస్థూపంలో 5 కోట్లు సాయి నామ పుస్తకాలను భక్తుల చేతుల మీదుగా వేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. సాయి గురువులు అమ్ముల సాంబశివరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నాం. ఉదయం 8 గంటలకు సత్యవ్రతాలు జరుగుతాయి.

– మక్క వెంకటిసాయి, ఆలయం ధర్మకర్త, ఆనందపురం

కల్యాణ వైభోగమే..

అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో శనివారం పుష్య బహుళ ఏకాదశి సందర్భంగా ఉషా పద్మిని ఛాయా దేవేరులతో శ్రీవారి ఉత్సవమూర్తులను కల్యాణమూర్తులుగా అలంకరించి అనివెట్టి మండపంలో కల్యాణం జరిపించారు. ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో ఈవో వై.భద్రాజీ సమక్షంలో అర్చకులు వేదమంత్రోచ్చారణల నడుమ కల్యాణం నిర్వహించారు.



– అరసవల్లి

నూర్పిడి యంత్రాలతో జాగ్రత్త..

పంట పొలాల్లో నూర్పిడి యంత్రాలతో నూర్పులు చేస్తున్న క్రమంలో ధాన్యం గడ్డి ఎగురుతూ నేరుగా 11 కె.వి., 33 కె.వి. విద్యుత్ లైన్లపై పడి విద్యుత్ బ్రేక్ డౌన్‌లకు కారణమౌతున్నాయి. ఈ నేపథ్యంలో యంత్రాల యజమానులు అప్రమత్తంగా వ్యవహరించాలని విద్యుత్ ఆపరేషన్స్ ఈఈ పైడి యోగేశ్వరరావు పేర్కొన్నారు. వైర్లు లేని ప్రాంతంలో నూర్పు యంత్రాలు పెట్టుకోవాలని సూచించారు. –అరసవల్లి



‘పూర్తిస్థాయి నివేదిక అందజేయాలి’

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో 34 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అన్యాయంగా, అక్రమంగా తమను తొలగించారని లేబర్ కోర్టును ఆశ్రయించారు. ఫిర్యాదు మేరకు శనివారం డే అండ్ నైట్ కూడలిలోని కార్మిక శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అజేయ్ కార్తిక్ ఇరు వర్గాల వాదన విన్నారు. ముందుగా బాధితులు తమ సమస్యను వివరించారు. వర్సిటీ అధికారుల తరఫున కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లతో కూడిన బృందం హాజరైంది. తొలగింపునకు సంబంధించిన పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ స్పష్టం చేశారు. ఫిబ్రవరి 7వ తేదీకి విచారణను అసిస్టెంట్ లేబర్ కమిషనర్ వాయిదా వేశారు.

జాతీయ ఉషూ పోటీలకు శిరీష

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లాకు చెందిన ఉషూ గేమ్ స్టార్ క్రీడాకారిణి ముద్దాడ శిరీష ప్రతిష్టాత్మక జాతీయ ఉషూ ఛాంపియన్‌షిప్ క్రీడా పోటీలకు ఎంపికైంది. డెహ్రాడూన్ వేదికగా త్వరలో జరిగే ఈ పోటీల్లో 65 కేజీల విభాగంలో ఈ యువ క్రీడాకారిణి ప్రాతినిధ్యం వహించనుంది. ఈమెను శనివారం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అభినందించారు. డీఎస్‌డీఓ డాక్టర్ శ్రీధర్‌రావు, కె.భాస్కరరావు, ఆర్.శివకుమార్, చంగల్‌రావు, కె.తారకరామ, లోకేష్ పాల్గొన్నారు.

ఢిల్లీ పెరేడ్‌కు ఇద్దరు ఎన్‌సీసీ క్యాడెట్లు


వి.తరుణ్ పి.కళ్యాణ్

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు ఎల్.తరుణ్, పి.కళ్యాణ్ ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకల పెరేడ్‌కు ఎంపికైనట్లు ఎన్‌సీసీ అధికారి కెప్టెన్ డాక్టర్ వై.పోలినాయుడు శనివారం తెలిపారు. వీరిని ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేఖ, 14వ ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ కేదార్నాథ్ సాహూ, పరిపాలన అధికారి కల్నల్ ప్రసూనకుమార్ పండా, అధ్యాపకులు అభినందించారు. గాయత్రి కళాశాలకు చెందిన మహిళా ఎన్‌సీసీ క్యాడెట్ కొర్నాన ధనలక్ష్మి సైతం ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే వేడుకల్లో పెరేడ్‌కు ఎంపికైన విషయం తెలిసిందే.

సాంకేతికతతో సైబర్ నేరాల ఛేదన

శ్రీకాకుళం క్రైమ్ : సైబర్ నేరాలు అరికట్టేందుకు సాంకేతికత పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందని ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జూమ్ కాన్ఫరెన్సులో వివిధ పోలీస్ స్టేషన్ల నుంచి పాల్గొన్న డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలతో ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ఆర్థిక, సైబర్ నేరాల్లో పోగొట్టుకున్న నగదును ఫ్రీజ్ తదితర అంశాలపై అదనపు ఎస్పీ కె.వి.రమణతో కలిసి చర్చించారు.

ఆధ్యాత్మిక చింతన అలవరుచుకోవాలి

శ్రీకాకుళం కల్చరల్: మైసూర్ దత్తపీఠాధిపతులు గణపతి సచ్చిదానంద స్వామిజీ, ఉత్తరాధిపతి దత్త విజయానంద తీర్థ స్వామీజీలు రెండురోజుల పర్యటన శనివారంతో ముగిసింది. విశాఖపట్నం బయలుదేరే ముందు స్వామీజీలకు ట్రస్టుసభ్యులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత అలవరుచుకుని ప్రశాంత వాతావరణంలో జీవనం సాగించాలన్నారు. చిం దత్త క్షేత్రం అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం 200 మంది భక్తులు సామూహిక భగవద్గీత పారాయణ చేశారు. జమ్మిపేటకు చెందిన జి.ఈశ్వరరావు రచించిన దత్తరంజని పుస్తకాన్ని స్వామీజీ ఆవిష్కరించారు. ఇందులో సాక్షిలో ప్రతి గురువారం ప్రచురితమయ్యే దత్తబోధనలు కూడా పొందుపరిచారు. అనంతరం అరసవల్లి రోడ్డులోనిరమ్య తిరుమల ఆలయానికి వెళ్లి స్వామిని దర్శించుకున్నారు.


దత్తరంజని పుస్తకావిష్కరణ చేస్తున్న స్వామీజీ

కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ గవర గోవిందరావు, సభ్యులు గవర బాబూరావు, జి.దుర్గయ్య, పన్నాల రామకృష్ణ, రుద్రశేఖర్, కె.విజయకుమార్, కె.ఉమాదేవి, కె.నాగేశ్వరరావు, ఐ.వేంకటేశ్వరరావు, టి.తిరుమల తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీపురం ప్రాథమికోన్నత పాఠశాలను కొనసాగించాలి

ఎచ్చెర్ల: లావేరు మండలం లక్ష్మీపురంలో ప్రాథమికోన్నత పాఠశాల కొనసాగించాలని స్కూల్ యాజమాన్య కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు శనివారం మండల విద్యాశాఖ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. జీఓ 117 సరవణ, పాఠశాలల పునర్వ్యవస్థీకరణలో భాగంగా మోడల్ ప్రైమరీ పాఠశాలగా డౌన్ గ్రేడ్ చేస్తూ ఇక్కడ చదువుతున్న 6, 7, 8 తరగతుల విద్యార్థులను తామాడ ఉన్నత పాఠశాలలో చేర్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం తగదన్నారు.


అధికారులకు వినతిపత్రం అందిస్తున్న స్కూల్ కమిటీ సభ్యులు

మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

ఎచ్చెర్ల క్యాంపస్: పెద్ద కొంగరాం గ్రామానికి చెందిన శ్రీనివాసరావు బైక్‌పై 18 బాటిళ్ల తరలిస్తుండగా తోటపాలెం సమీపంలో ఎచ్చెర్ల పోలీసులు పట్టుకున్నారు. శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై వి.సందీప్‌కుమార్ తెలిపారు.

వెంకన్నకు విశేష పూజలు


పూజలందుకుంటున్న స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని మొండేటివీధి వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు పట్నాల రామకృష్ణ శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేకంగా అలంకరణ చేశారు. సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణలు జరిగాయి.

జూట్ సంచులే మేలు


సంచులు పంపిణీ చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: సామాజిక బాధ్యతగా ప్రతిఒక్కరూ ప్లాస్టిక్ కవర్ల బదులు జూట్, గుడ్డ సంచులనే వినియోగించాలని సంఘ సేవకుడు ఉర్లం శివతేజ అన్నారు. మదర్స్ లవ్ ఫౌండేషన్, జీఈవో సంయుక్త నిర్వహణలో శనివారం పాతబస్టాండ్ కూడలిలో ట్రాఫిక్ కానిస్టేబుల్ చేతుల మీదుగా గుడ్డ సంచులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు సుప్రజా రౌత్, జీఈవో అధ్యక్షులు సద్గుణ, సాయి బాబా ఈవేంట్స్ బాబా, సంతోషిణి, పొడుగు చరణ్, వాన జ్యోతి పాల్గొన్నారు.

మానవ హక్కులను పరిరక్షించాలి

శ్రీకాకుళం: మానవహక్కుల పరిరక్షణ అందరి బాధ్యతని భారతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షుడు పూర్ణచంద్రరావు సాహూ అన్నారు. నగరంలోని ఎన్‌జీవో హోంలో భారతీయ హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు కొంక్యాన వేణుగోపాల్ అధ్యక్షతన భారతీ హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ జిల్లా నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా రౌతు సూర్యానారాయణను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని ఏపీ ఎన్‌జీవో సంఘ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి చౌదరి పురుషోత్తంనాయుడు అభినందించారు. కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ పైడి వరహానర్సింహులు, జిల్లా సెక్రటరీ గార హేమసుందర్, జిల్లా కోఆర్డినేటర్ రాయిపల్లి అర్జున్, కర్ణం సంతోష్, గంటల సురేష్, గణేష్ పండా, ఆకుల అప్పలసూరి తదితరులు పాల్గొన్నారు

కేజీబీవీ విద్యార్థులకు అభినందన

ఎచ్చెర్ల క్యాంపస్: పొన్నాడ కేజీబీవీ నుంచి అమెజాన్ ఫ్యూచర్ ఇంజినీరింగ్‌కు ఎంపికైన 9వ తరగతి విద్యార్థులు బిందుశ్రీ, చందన, ఐశ్వర్య, లహరి, 8వ తరగతి విద్యార్థి విమలను డీఈఓ తిరుమల చైతన్య అభినందించారు. పొన్నాడ కేజీబీవీని శనివారం సర్వశిక్ష ఏపీసీ రోణంకి శశిభూషణ్‌తో కలిసి సందర్శించారు. ఏఐ ప్రాజెక్టు ద్వారా విద్యార్థులు అమెజాన్ ఫ్యూచర్ ఇంజినీరింగ్‌కు ప్రోగ్రామ్‌కు ఎంపిక కావటం శుభపరిణామమని చెప్పారు. క్లాస్ వర్క్, విద్యార్థుల ప్రగతి నివేదికను ఎస్‌వో సూర్యకళ వివరించారు.


విద్యార్థినులను అభినందిస్తున్న డీఈవో, ఏపీసీ

హామీలు అమలయ్యేదెన్నడు?

శ్రీకాకుళం పాతబస్టాండ్: కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ వద్ద థాలీ బజావో పేరిట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు అంబటి కష్ణారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలల కాలం గడుస్తున్నా ఆర్థిక భారం అనే కుంటిసాకులు చెపుతూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి గాదం వెంకట త్రినాథరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రెల్ల సురేష్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు కె.వి.ఎల్.ఎస్ ఈశ్వరి, రాష్ట్ర ఎస్సీ సెల్ విభాగం ప్రధాన కార్యదర్శి తెంబూరు మధుసూదన్‌రావు, నియోజకవర్గాల ఇన్‌చార్జిలు బొత్స వెంకటరమణ, ఆబోతుల వెంకటనాయుడు, మామిడి సత్యనారాయణ, అంబటి దాలినాయుడు, రాంప్రసాద్, ఇజ్జురోతు రమణ, సోడవరం లీలావతి, చంద్రశేఖర్, సురియా బేగం, రవికుమార్, అంబటి లక్ష్మణరావు, ఆర్.సుదర్శనరావు తదితరులు పాల్గొన్నారు.


కలెక్టరేట్ వద్ద నిరసన తెలియజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

వేంకటేశ్వరాలయానికి విరాళాలు

శ్రీకాకుళం కల్చరల్: డీసీసీబీ కాలనీలో భూ వేంకటేశ్వరస్వామి దేవాలయానికి సనపల నరసింగరావు, రమాదేవి దంపతులు సాలిగ్రామాలు, చమ్మల పురుషోత్తం, ఉమాకుమారి దంపతులు కేజీ వెండి పళ్లెం విరాళంగా సమర్పించారని అర్చకులు గోపాలాచార్యులు తెలిపారు. స్వామివారి స్వర్ణకిరీటానికి బుడుమూరు ప్రభాకరరావు, ఆండాళ్లమ్మ దంపతులు రూ.10వేలు అందజేశారని చెప్పారు.

గ్రంథాలయాలకు పుస్తకాల వితరణ

జి.సిగడాం: గ్రంథాలయాల అభివృద్ధి యువత ముందుకు రావాలని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి బి.కుమార్‌రాజుఅన్నారు. శనివారం వెంకయ్యపేట గ్రామానికి చెందిన సబ్ రిజిస్ట్రార్ కాయల రవి, ఎం.సంతోషి, ఎ.కనకరాజులు గ్రంథాలయానికి పోటీపరీక్షల పుస్తకాలు వితరణగా అందించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శంకరరావు, గ్రంథాలయాధికారి సీహెచ్ వెంకటేష్ పాల్గొన్నారు.

ఓటే వజ్రాయుధం


శ్రీకాకుళం క్రైమ్ : ప్రతిజ్ఞ చేస్తున్న ఎస్పీ మహేశ్వర రెడ్డి, అదనపు ఎస్పీలు రమణ, శ్రీనివాసరావు


రణస్థలం: ఉత్తమ బీఎల్‌ఓగా నిలిచిన కోష్ట సచివాలయ మహిళా పోలీసు బమ్మిడి అమ్మెజీకి ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే ఎన్ఈఆర్


కొయ్యాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రిన్సిపాల్ కీర్తి తవిటినాయుడు


శ్రీకాకుళం న్యూకాలనీ: మహిళా డిగ్రీ కళాశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రిన్సిపాల్ సూర్యచంద్ర


శ్రీకాకుళం న్యూకాలనీ: ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో భారతదేశం ఆకృతిలో ఆకట్టుకున్న బాలబాలికలు


ఎచ్చెర్ల: లావేరులో ర్యాలీ నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు


ఎచ్చెర్ల క్యాంపస్: ఎస్ఎంపురం ఆర్‌జీయూకేటీ క్యాంపస్‌లో ఓటు హక్కు ర్యాలీ


ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో ఓటు హక్కుపై ప్రతిజ్ఞ

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం వంటిదని వక్తలు పేర్కొన్నారు. శనివారం శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాల వ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ర్యాలీలు, మానవహారాలు చేపట్టి ఓటు హక్కు ఆవశ్యకతను వివరించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఉత్తమ సేవలు అందించిన బీఎల్‌ఓలకు ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్


జి.సిగడాం: మోడల్ స్కూల్ ఆవరణలో ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ


శ్రీకాకుళం కల్చరల్: ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న ఉద్యోగులు